RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 14 | గురువారం 7 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00


2 లో..

## తెలంగాణలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీ

తెలంగాణ రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీకి రేవంత్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం 17 కార్పొరేషన్లకు చైర్మన్లతోపాటు వైస్ చైర్మన్లను నియమించింది. మరికొన్ని కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీని ఈ ఏడాది జులైలో చేపడతామని టీపీసీసీ చీఫ్ మహేశ కుమార్ గౌడ్ వివరించారు.




## బెంగాల్ సీఎం ప్రమాణ స్వీకార

# కార్యక్రమానికి ముహూర్తం ఖరారు

కోల్‌కతా, అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దీంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో వరుసగా చర్చలు జరుపుతోంది. అయితే పశ్చిమ బెంగాల్ రాజకీయాలకు సంబంధించిన కీలక పరిణామం చోటు చేసుకుంది. మే 9వ తేదీ (శనివారం) ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య బుధవారం కోల్‌కతాలో ప్రకటించారు. ఉదయం10 గంటలకు మహానగరంలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు.గురువారం సాయంత్రం కోల్‌కతాలో శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని సమీక్ భట్టాచార్య తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్రం మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా కొలువుదీరనున్న మంత్రి వర్గంలో దాదాపు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది. మరోవైపు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికే దృష్టి కేంద్రీకరించారు.








## భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ నియామకం చెల్లదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు

తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ బి. శివధర్ రెడ్డి నియామకం చెల్లదంటూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు.

2


2

## కేటీఆర్ వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్

# కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్..



- రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం
- ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి
- రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యూవల్ సీఎం
- బడేభాయ్ చెప్పినట్లుగా.. చోటేభాయ్ ఆడుతున్నారు
- కాంగ్రెస్.. కరోనా కంటే డేంజర్
- మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

పేజీ 2లో

సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఈరోజు(బుధవారం) వరంగల్ జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.



2

## బీజేపీ నెక్స్ట్ టార్గెట్ తెలంగాణే..

రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత
హామీలు అమలు చేయకపోవడంతో
ప్రజలు శాపనార్థాలు
మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు
ఈటెల రాజేందర్


2

## కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం: సీతక్క

## కెటిఆర్‌కు బండి సంజయ్ కరెక్ట్: అద్దంకి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్ఏ కెటిఆర్ దిగజారి మాట్లాడుతున్నారని ఎంఎల్ సి అద్దంకి దయాకర్ విమర్శించారు. కెటిఆర్ కౌంటర్ కు అద్దంకి రీకౌంటర్ ఇచ్చారు. మాజీ సిఎం కెసిఆర్ గురించి కాంగ్రెస్ నేతలు మర్యాదగా మాట్లాడాలని కెటిఆర్ అంటున్నారని, కానీ సిఎం రేవంత్‌పై కెటిఆర్ మర్యాద ఎందుకు మరిచారని ప్రశ్నించారు.


2


2

## రిచ్ కిడ్స్ ట్రాప్ అండ్ రేప్ కేస్ లో సంచలన నిజాలు వెలుగులోకి

# తెలంగాణలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీ

హైదరాబాద్,అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీకి రేవంత్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం 17 కార్పొరేషన్లకు చైర్మన్లతోపాటు వైస్ చైర్మన్లను నియమించింది. మరికొన్ని కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీని ఈ ఏడాది జులైలో చేపడతామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు.

బ్రహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్: బస్వరాజు శ్రీనివాస్
కమ్మ కార్పొరేషన్ చైర్మన్: బండి రమేశ్
వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్: గట్టు తిమ్మప్ప
యాదవ కార్పొరేషన్ చైర్మన్: రఘునాథ్ యాదవ్
వడ్డెర కార్పొరేషన్ చైర్మన్: గుంజా రేణుక
హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్: దూడెం వెంకట రమణ
లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్: చరణ్ కౌశిక్
తెలుగు అకాడమీ చైర్మన్: ప్రొఫెసర్ వెంకట రమణ
వాషర్ మెన్ – డాక్టర్ అజయ్ కుమార్
గీత కార్మిక – చంద్ర శేఖర్ గౌడ్
పెరిక – గొంగరి వెంకటేశర్లు
మేర – సంగ వెంకట్ రాజం
మున్నూరు కాపు – బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి
పద్మశాలి – గూడూరి శ్రీనివాస్
వెలమ – జువ్వాడి నర్సింగ్ రావు

# భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ నియామకం చెల్లదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ బి. శివధర్ రెడ్డి నియామకం చెల్లదంటూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక డీజీపీ నియామకంపై గతంలో దాఖలు చేసిన పిటిషన్‌కు అనుబంధంగా కొత్త అప్లికేషన్‌ను పిటిషనర్ కోర్టులో దాఖలు చేశారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజీపీ నియామకం జరిగిందని తన పిటిషన్‌లో ధన్‌పాల్ రావు స్పష్టం చేశారు. యూపీఎస్సీ నుంచి అర్హుల జాబితా తీసుకోలేదని పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే.. డీజీపీగా నియామకం జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చీఫ్ సెక్రటరీ ర్యాంకులో ఆయనను నియమించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

# కేటీఆర్ వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్

హనుమకొండ, అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలు 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని ఎద్దేవా చేశారు. శనివారం జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుపై నాయిని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక నకిలీ విత్తనాలు అమ్మే ముఠా అని, వారి హయాంలో 7 వేల మంది రైతులు మరణించారని ఆయన గుర్తుచేశారు. రైతులపై ఎఫ్ఐఆర్ చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, రైతులను నట్టేట ముంచిన చరిత్ర వారిదని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్‌ను అడ్డంపెట్టుకుని రాష్ట్ర సంపదను దోచుకున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ' స్క్రిప్ట్ రాసిస్తే చదవడం కాదు, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయా నీది?. ఒకప్పుడు మీ కుటుంబం సోనియా గాంధీ చుట్టూ తిరిగారు. కేటీఆర్ వెంట ఉన్న వాళ్లంతా దోపిడీదారులే.. నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హనుమకొండ చౌరస్తాకు వస్తావా? రైతులను నట్టేట ముంచింది బీఆర్ఎస్. నా ప్రశ్నలకు కాదు, ముందు నీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వు' అని అన్నారు.

# బీజేపీ నెక్స్ట్ టార్గెట్ తెలంగాణే..

### రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత

### హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు శాపనార్థాలు

### మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

గజ్వేల్(సిద్దిపేట):

బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించిందని... నెక్స్ట్ టార్గెట్ తెలంగాణే అని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఈ నెల 10న ప్రధానమంత్రి మోదీ సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బహిరంగ సభ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో బుధవారం నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆ యన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో నిర్వహించిన ఐదు రాష్ట్రాల ఎన్నికలతో కుటుంబ పాలనకు కాలం చెల్లిందని నిరూపిం చాయని, బెంగాల్, తమిళనాడులలో కుటుంబ పార్టీలను ప్రజలు ఇంటికి పంపించారన్నారు. చరిత్ర నిర్మాతలు ప్రజలేనని, ప్రజలు అనుకుంటే ప్రళయాన్ని సృష్టించగలరని, ముఖ్యమంత్రులను, మంత్రులను ఓడించి, ఆటోడ్రైవర్‌ను గెలిపించారంటే ప్రజలను తక్కువగా అంచనా వేయవద్దన్నారు. తమిళనాడు ఎన్నికలతో డబ్బులతో ఏదైనా సాధించగలమని భావించే కుటుంబ పార్టీలు బుద్ధి తెచ్చుకోవాలని, అధికారం, అహంకారం, దౌర్జన్యం, బెదిరింపులు, గుండాయిజం, రౌడీయిజం ఎప్పుడూ పనిచేయవని, కేసీఆర్‌ను, మమతా బెనర్జీని అందుకే ప్రజలు ఓడించారని అన్నారు. బెంగాల్‌లో 293 సీట్లలో 206 సీట్లను బీజేపీకి ఇచ్చి సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, 15ఏళ్లు సీఎంగా పనిచేసిన మమత ఓడిపోవడం, పార్టీ నిర్మాణం లేకుండా, సంస్థాగత నాయకులు, డబ్బులు, పరపతి లేకుండా పోటీచేసిన విజయ్ గెలుపొందడంతోనైనా నాయకులు అర్థం చేసుకోవాలన్నారు.నాడు ఎన్టీఆర్, నేడు విజయ్ ప్రభంజనం సృష్టించారని, సామాన్యులను సైతం గెలిపించి ప్రజలు తమ సత్తాచాటారని కొనియాడారు. తెలంగాణలో రెండేళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారని, రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. రేవంత్ ప్రభుత్వం నిష్క్రియా పర్వతంగా ఉందని, కాంట్రాక్టర్లు బిల్లులు ఇవ్వకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. 50ఏళ్లుగా తెలంగాణ బీజేపీ నాయకులు సంబరాల కోసం ఎదురు చూస్తున్నారని,సంబరాలు చేసుకునే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. మోదీ సభకు సిద్దిపేట జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్, నాయకులు కప్పర ప్రసాద్, గాడిపల్లి భాస్కర్, సింగం సత్తయ్య, రాంరెడ్డి, జశ్వంత్‌రెడ్డి, పేర్ల శ్రీనివాస్, నందన్‌గౌడ్, మల్లేశ్, అశోక్‌గౌడ్, మనోహర్‌యాదవ్, అశోక్‌యాదవ్ పాల్గొన్నారు.

# విజయ్‌కు గవర్నర్ ఆహ్వానం.. ప్రమాణ స్వీకారానికి రాహుల్ గాంధీ

### కాంగ్రెస్ శాసనసభా పక్షం టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతు

### 7న చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకారం

చెన్నై: సమాచార యోగి ప్రతినిధి



తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి. తమిళనాడు కాంగ్రెస్ శాసనసభా పక్షం టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతు తెలుపుతూ విజయ్‌ను బుధవారం ఉదయం కలిసింది. ఈ నేపథ్యంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో విజయ్ కలుసుకోనున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. ఈ విషయాన్ని గవర్నర్ సైతం ధ్రువీకరించారు. ఈనెల 7న చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకారానికి విజయ్ పార్టీ సన్నాహాలు చేస్తుండగా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ ప్రమాణస్వీకారానికి హాజరయ్యే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

### వేగంగా పరిణామాలు

టీవీకేకు మద్దతు ఇవ్వాలని విజయ్ నేరుగా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వాన్ని కోరినట్టు ఆ పార్టీ ఎంపీ, సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలియజేయడంతో పార్టీ తమిళనాడు శాసనసభాపక్షం బుధవారం చెన్నైలో సమావేశమైంది. ఈ సమావేశంలో టీవీకేకు మద్దతు తెలపాలని నిర్ణయం తీసుకున్నారు. దీనిని ఏఐసీసీ తమిళనాడు ఇన్‌చార్జి గిరిశ్ చోడంకర్ అధికారికంగా ప్రకటించారు. అనంతరం చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయంలో విజయ్‌ను కాంగ్రెస్ నేతలు కలుసుకుని మద్దతు తెలియజేశారు. తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు 108 సీట్లలో గెలుపు అవసరం కాగా, టీవీకే 108 సీట్లు గెలుచుకుంది. 5 సీట్లు గెలిచిన కాంగ్రెస్ మద్దతు ప్రకటించడంతో ఆ బలం 113కు చేరింది. పాట్టాలి మక్కల్ కట్చి (పీఎంకే) నుంచి ఎంపికైన నలుగురు ఎమ్మెల్యేలు కూడా విజయ్‌ను ఆయన నివాసంలో కలిసారు. కాగా, తలో రెండు స్థానాలు గెలిచిన సీపీఐ, సీపీఐ, వీసీకేతో పాటు ఒక చోట గెలిచిన ఐయూఎంఎల్ కూడా టీవీకేకు మద్దతిచ్చే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

# కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్..

### రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం

### ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి

### రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం

### బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారు

### కాంగ్రెస్.. కరోనా కంటే డేంజర్

### మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

వరంగల్, అన్వేషనేత్రం ప్రతినిధి



సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఈరోజు(బుధవారం) వరంగల్ జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

### నా సవాల్ స్వీకరించాలి..

ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనా మా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరా వు స్వీకరిస్తారో లేదో చెప్పాలని అన్నారు. సమ్మక్క – సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. కానీ యూరియా బస్తాలు ఇచ్చేది మాత్రం తెలియదని కేటీఆర్ విమర్శించారు.

### కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్..

బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. కానీ యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదా అని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్‌గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్ ఒక బోగస్ పత్రం, చిత్తుకాగితమని విమర్శించారు. ఒట్టుపెట్టి ఓట్లు అడిగి రేవంత్‌రెడ్డి నయవంచన చేశారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అది మెగా రైతు మేళా కాదని.. దగా రైతు మేళా అని విమర్శించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఫొటోలు పోలీసుస్టేషన్ల దగ్గర గోడలపై అతికించి... వీళ్లు దొంగలని రాయాలని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్.. కరోనా కంటే డేంజర్ అని సెటైర్లు గుప్పించారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్‌రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

# కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం: సీతక్క

హైదరాబాద్,అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.'రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు.'ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క–సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

# కెటిఆర్‌కు బండి సంజయ్ కరెక్ట్: అద్దంకి

హైదరాబాద్:

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్ఎ కెటిఆర్ దిగజారి మాట్లాడుతున్నారని ఎంఎల్ సి అద్దంకి దయాకర్ విమర్శించారు. కెటిఆర్ కౌంటర్ కు అద్దంకి రీకౌంటర్ ఇచ్చారు. మాజీ సిఎం కెసిఆర్ గురించి కాంగ్రెస్ నేతలు మర్యాదగా మాట్లాడాలని కెటిఆర్ అంటున్నారని, కానీ సిఎం రేవంత్‌పై కెటిఆర్ మర్యాద ఎందుకు మరిచారని ప్రశ్నించారు. ఇకపై కెటిఆర్ మాట్లాడిన భాషతోనే సమాధానం చెబుతామని హెచ్చరించారు. కెటిఆర్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ కరెక్ట్ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏం చేసిందో చర్చిద్దామని సవాల్ విసిరారు. పదేళ్లలో బిఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. సిబిఐ విచారణ అంటే బిఆర్ఎస్ కు భయం పట్టుకుందని అద్దంకి దయాకర్ ఎద్దేవా చేశారు. కెటిఆర్ తో తిట్ల పోటీకి తాము రెడీగా ఉన్నాయని అద్దంకి దయాకర్ తెలిపారు.

# రిచ్ కిడ్స్ ట్రాప్ అండ్ రేప్ కేస్ లో సంచలన నిజాలు వెలుగులోకి

హైదరాబాద్:

రిచ్ కిడ్స్ ట్రాప్ అండ్ రేప్ కేస్ లో సంచలన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటి వరకు 25 మంది రిచ్ మైనర్ బాలికలను అర్జున్ అండ్ కో ట్రాప్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. పోలీసులకు దొరక్కుండా లీగల్ గా చాలా పగడ్బందీగా అర్జున్ అండ్ కో వ్యవహరించారు. తన స్నేహితులు హర్ష, జతిన్, శ్రీజిత్ ల సెల్ ఫోన్ ల నుండి అమ్మాయిలను అన్నదమ్ములు అర్జున్, రాజీవ్ ట్రాప్ చేశారు. పోలీసులకు దొరికినా తన మీదకు రాకుండా స్నేహితుల ఇన్ స్టా గ్రామ్ లను వాడుకున్నారు. మైనర్లు ట్రాప్ అయ్యాక, వారి తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో వెళ్లి మైనర్లతో లైంగికంగా అర్జున్ పాల్గొన్నాడు. అలా 25 మంది మైనర్ అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేసి అర్జున్ అండ్ రాజీవ్ డబ్బులు వసూలు చేశారు. ఇప్పటి వరకు 40 లక్షలకు పైగా మైనర్ అమ్మాయిల నుండి అన్నదమ్ములు వసూలు చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది.

# మంత్రి కొండా సురేఖమ్మ ఆదేశాలతోనే ధూప, దీప, నైవేద్య అర్చకులకు తగిన గుర్తింపు

-ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ

-మంత్రి కొండా సురేఖమ్మకు కృతజ్ఞతలు తెలిపిన అర్చకులు




దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి ధూప, దీప, నైవేద్య అర్చకుల సమస్యలను సానుకూలంగా వింటూ..వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి కొండా సురేఖమ్మ ఆదేశాలతోనే దేవాదాయ శాఖ అధికారులు ధూప, దీప, నైవేద్య అర్చకులకు తగిన ప్రాధాన్యతనిస్తున్నారని ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ తెలిపారు. మంగళవారం ధూప, దీప, నైవేద్య సంఘం అర్చకులు హైదరాబాద్ లో మంత్రి కొండా సురేఖమ్మ అందుబాటులో లేని కారణంగా..దేవాదాయ శాఖ కమిషనర్ మరియు అధికారులను కలిసి వారికున్న కొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన వెంటనే ధూప, దీప, నైవేద్య సంఘం అర్చకులు ఎదుర్కొంటున్న సమ





ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,గుర్రంపోడు మండలంలో,బుడ్డా రెడ్డి గూడెం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని మరియు ధ్వజ స్తంభాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో భక్తులు,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,మహిళలు,యువజన కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా సభ్యులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు మండల నాయకులు అశేష జనవాహినితో కలిసి హాజరైన
ప్రజల అభివృద్ధిని కాంక్షించే
ప్రజాదరణ కలిగిన జన నాయకుడు
స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు

# వస్తావా? రేటెంత? అంటూ ఐపీఎస్ అధికారిణి సుమతికి వేధింపులు అంటే సాధారణ మహిళల పరిస్థితి ఎంత గోరంగా ఉంటదో ప్రజలు గమనించగలరు

దిల్‌సుఖ్‌నగర్‌లో మంగళవారం అర్ధరాత్రి మల్కాజ్‌గిరి సీపీ సుమతి స్పెషల్ ఆపరేషన్
కామన్ లేడీలా అర్ధరాత్రి రోడ్డుపై నిల్చున్న ఐపీఎస్ అధికారి సుమతిని చుట్టుముట్టిన పోకిరీలు
అర్ధరాత్రి 12 గంటల నుంచి 3.30 వరకు సాగిన స్పెషల్ ఆపరేషన్
40 మంది పోకిరీలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
పట్టుబడ్డ వారంతా విద్యార్థులు, ఉద్యోగులే ఎంత గోరం ఇలాంటి
మానవత్వం లేని భయంకరమైన
మృగాలు ప్రజలు అర్థం కావాలి
ఇందులో పలువురు గంజాయి మత్తులో ఉన్నట్లు సమాచారం
40 మంది పోకిరీలకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు
ఐపీఎస్ అధికారిణినే ఇంత వేధించారు అంటే అత్యవసర పరిస్థితుల్లో అర్ధరాత్రి బయటకు వెళ్ళే సాధారణ మహిళల పరిస్థితి ఏంటి ఇలాంటి అధికార్ణిని ప్రజలు
అభినందించాలి సెల్యూట్



# ఖమ్మంలో అభివృద్ధి దూకుడు... మంత్రి తుమ్మల దిశానిర్దేశంతో ప్రగతి పథం

## 20 ఎకరాల్లో వెంకటేశ్వర స్వామి ఆలయానికి మంత్రివర్గ ఆమోదం

## డీఎఫ్టీతో ఇంటికే మినరల్ నీరు... దేశానికి ఆదర్శ ప్రాజెక్ట్

## మూడున్నరేళ్లలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు

## డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ రంగాల్లో విస్తృత పనులు

## పేదలకు గృహాలు, మౌలిక సదుపాయాల్లో పెరుగుదల

## తుమ్మల దూరదృష్టి, పట్టుదలతో ఖమ్మం కొత్త దశలోకి

## మేయర్ పునకొల్లు నీరజ,15 డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణసైదుబాబు..





ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుచూపు, కార్యదక్షతతో అభివృద్ధి దూసుకెళ్తోందని నగర మేయర్ పునుకొల్లు నీరజ, 15వ డివిజన్ రావూరి కరుణా సైదుబాబు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత మూడున్నర సంవత్సరాల్లో సుమారు రూ.100 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నగర అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించడమే విజయానికి కారణమని చెప్పారు. ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూరేలా పనులు అమలు చేస్తున్నారని వివరించారు. మౌలిక సదుపాయాల విస్తరణలో మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయని చెప్పారు. తుమ్మల పట్టుదల వల్లే ఈ మార్పు సాధ్యమైందని స్పష్టం చేశారు.

**టీటీడీ దేవాలయం... ఖమ్మానికి ప్రతిష్ఠాత్మక గుర్తింపు**

ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో 20 ఎకరాల్లో వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. ఈ ఆలయం నగరానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారీ స్థాయిలో భక్తులను ఆకర్షించే ఆధ్యాత్మిక కేంద్రంగా ఇది అభివృద్ధి చెందనుందని చెప్పారు. ఆలయ నిర్మాణంతో పర్యాటక రంగానికి ఊతం లభిస్తుందని వివరించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఇది దోహదపడనుందని అన్నారు. టీటీడీ ప్రమాణాలతో నిర్మాణం జరగనుందని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కోసం మంత్రి తుమ్మల ప్రత్యేకంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ముందుచూపు వల్లే ఖమ్మానికి ఈ గౌరవం దక్కిందని తెలిపారు. అదేవిధంగా టిటిడి బోర్డులో ఈరోజు ఆమోదం తెలిపినందుకుగాను టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు గారికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ

**డీఎఫ్టీ ప్రాజెక్ట్... ఇంటికే మినరల్ నీరు**

దేశంలోనే తొలిసారిగా డీఎఫ్టీ (డ్రింక్ ఫ్రమ్ టాప్) ప్రాజెక్ట్ ఖమ్మంలో ప్రారంభం కానుందని మేయర్ రావూరి కరుణా సైదుబాబు వెల్లడించారు. ఈ పథకం ద్వారా ట్యాప్ తిప్పగానే నేరుగా మినరల్ నీరు అందనుందని తెలిపారు. మొదటగా 15వ డివిజన్ పరిధిలో ఈ ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్లు చెప్పారు. అమృత్ పథకం, మునిసిపల్ నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వేలాది కుటుంబాలకు శుద్ధి చేసిన తాగునీరు అందనుందని వివరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇది కీలక అడుగని అన్నారు. ఆధునిక సాంకేతికతతో నీటి శుద్ధి వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. దేశానికి ఆదర్శంగా నిలిచే ప్రాజెక్ట్‌గా ఇది మారనుందని చెప్పారు. ఈ ప్రణాళిక కూడా మంత్రి తుమ్మల దూరదృష్టి ఫలితమేనని స్పష్టం చేశారు.

**రూ.100 కోట్లతో మౌలిక సదుపాయాల విస్తరణ**

నగరంలో రూ.100 కోట్లకు పైగా నిధులతో డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ రంగాల్లో పనులు కొనసాగుతున్నాయని రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. కొత్తగూడెం స్కూల్ నుంచి ఎస్సీ కాలనీ వరకు రూ.50 లక్షలతో డ్రైన్ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. పశువుల ఆసుపత్రి నుంచి బస్తీ దవాఖానా వరకు డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని వివరించారు. పలు ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు. పీబీ నగర్‌లో విద్యుత్ సౌకర్యం కల్పించారని తెలిపారు. 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఎన్ఎస్పీ కాల్వ వరకు సీసీ డ్రైన్ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. నగర మౌలిక వసతులు బలోపేతం అవుతున్నాయని వివరించారు. ఈ పనులన్నీ మంత్రి తుమ్మల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

పేదలకు గృహాలు... సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు

పేదల కోసం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి త్వరలో పంపిణీ చేయనున్నట్లు మేయర్ రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్లు, యూజీడీ పనులు చేపట్టినట్లు చెప్పారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి వైకుంఠ ధామం వరకు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతోందన్నారు. స్కూల్ భవనాలు నిర్మాణంతో విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పుట్టకోట ప్రాంతంలో ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. పుట్టకోట నుంచి అల్లిపురం వరకు బీటీ రోడ్లు నిర్మాణం కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి జరుగుతోందని వివరించారు. ఈ మార్పుకు మంత్రి తుమ్మల పట్టుదలే కారణమని తెలిపారు.

**తుమ్మల ముందుచూపుతో ఖమ్మం కొత్త దశలోకి**

ఖమ్మం నగర అభివృద్ధిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషిస్తున్నారని రావూరి కరుణా సైదుబాబు పేర్కొన్నారు. ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించడం ఆయన ప్రత్యేకతగా తెలిపారు. ప్రతి పనిని సమయానికి పూర్తి చేయడంలో కార్యదక్షత చూపుతున్నారని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే నాయకుడిగా ఆయన నిలిచారని వివరించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తున్నారని పేర్కొన్నారు. ఖమ్మాన్ని దేశానికి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. టీటీడీ దేవాలయం, డీఎఫ్టీ వంటి ప్రాజెక్టులు ఆయన దూరదృష్టికి నిదర్శనమని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అభివృద్ధి కొనసాగుతోందన్నారు. తుమ్మల నాయకత్వంలో ఖమ్మం కొత్త శకానికి నాంది పలుకుతోందని స్పష్టం చేశారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతను నివారించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా




రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు పట్టణంలో బుధవారం నాడు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్ లో నిరసన ధర్నా నిర్వహించారు.

సిపిఐ పార్టీ ఇల్లందు మండల ,పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్ లో ధర్నా నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ కొరతతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకవైపు డీజిల్ లేక రైతాంగం ట్రాక్టర్లు నడపలేక పంటలకు ఇబ్బందులు జరుగుతున్నాయని, రవాణా వ్యవస్థ పూర్తిగా కుంటుపడి పోతా ఉందని లారీలకి ఇబ్బందికరంగా మారిందని, ప్రతి ఒక్క కుటుంబం వీటి మూలంగా ఏదో ఒక రూపాన సమస్యలు ఎదుర్కొంటున్నారని, మధ్య, పేద తరగతి కుటుంబాల వారు గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతుంటే కొంతమంది దళారులు మార్కెట్లో వీటిని సొమ్ము చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. సామాన్యుడు పెట్రోల్ కొనుక్కుందాం అంటే కనీసం గంటల తరబడి పెట్రోల్ బంకుమందు నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వీటన్నింటిని పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని, అధికారులు మాత్రం గ్యాస్ , పెట్రోల్, డిజిల్ కొరత లేదని చెప్తూ చెబుతున్నారని, ఆచరణలో వాటిని నివారించే చర్యలు ఏమాత్రం చేపట్టడం లేదని వారు ఆరోపించారు. మొన్నటి వరకు యుద్ధం పేరుతో గ్యాస్ దొరకడం లేదని కుంటి సాకులు చెప్పారని, నేడు ఏమైందని ఉన్నటువంటి వాటిని బ్లాక్ మార్కెట్లలో అధిక రేట్లు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు తప్ప సామాన్యుడు బాధలు కష్టాలు తీర్చే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వీటిపై దృష్టి సారించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరత నివారించి అందరికీ అందుబాటులో తెచ్చే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ,ఏ ఐ టి యు సి బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, ఎఐటియుసి జిల్లా సమితి సబ్యులు గుగలోత్ కృష్ణ, విజయలక్ష్మి నగర్ ఉప సర్పంచ్ షెక్ ఖాసిం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్ ,మంచాల వేంకటేశ్వర్లు, దాట్ల వేంకటేశ్వర్లు, బైరబొయిన హదానందం, గాంధీ, ఉడుత ఐలయ్య, రామకృష్ణ, షెక్ వలి, మామిడి రవి, లక్ష్మణ్, సనప వేంకన్న, ఆలేం సాదనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అధికారులతో ప్రజా ప్రతినిధులతొ అభివృద్ధి జరుగుతున్న తీరు తెన్నుల విషయమై సమావేశంలో మాట్లాడిన మండల అధికారి కె.ధన్సింగ్.

మండల అభివృద్ధి అధికారి కే.ధన్ సింగ్, మండల వివిధ విభాగాల అధికారులతో సర్పంచ్ లతో ప్రజా ప్రతినిధులతో బుధవారం సమావేశాన్ని ఏర్పరిచారు. ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని, ఉపాధి కూలీలకు పనులను గుర్తించి వారికి పని కల్పించాలని, తాగునీటి సమస్య ఎక్కడ ఎక్కడ ఉందో గుర్తించి నివారించేందుకు కృషి చేయాలని, మండలంలో ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయించే బాధ్యతను తీసుకోవాలని, గృహ నిర్మాణ కార్మికులకు అందుతున్న పథకాల విషయమై చర్చించారు. లబ్ధిదారులకు సరైన రీతిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయా లేదా తెలుసుకోవాలని మండలంలోని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎంపీడీవో కే దన్ సింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ స్పెషల్ ఆఫీసర్డ వెటర్నరీ ఏడి డాక్టర్ కే. విజయ మేడం, సర్పంచులు, ఏఈ, ఏపీవో ఎంపీఓ, ఏఈ హౌసింగ్, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలలో పరిపాలనా భవన నిర్మాణం

**టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా శోభరాజ్**

**టిటిడి పాలకమండలి కీలక నిర్ణయాలు**

తిరుమల, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంది. భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా పలు అంశాలపై ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు తిరుమలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపనున్నాయి. తిరుమలలోని వరహస్వామి గెస్ట్ హౌస్-1 అభివృద్ధి పనుల కోసం రూ.3.6 కోట్ల నిధులు కేటాయించారు. అలాగే తిరుమలలో పరిపాలన భవనం నిర్మాణానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అలిపిరి వద్ద బస్సుల తనిఖీ కోసం రూ.4.5 కోట్లతో షెడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాంస్కృతిక రంగంలో భాగంగా ప్రముఖ కళాకారిణి శోభరాజ్‌ను టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా నియమించారు. ఇక సత్యసాయి జిల్లా లేపాక్షిలో కళ్యాణ మండపం నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. టీటీడీ ఉద్యోగుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు దర్శనం, లడ్డు కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. అలాగే ఉద్యోగుల హెల్త్ స్కీం రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధి పనులపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం ఇచ్చే నిధులను రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పెంచుతూ టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని పెంచేందుకు తిరుమలలో 51 ప్రాంతాలకు ఆధ్యాత్మిక పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇక వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని మే 1 నుంచి జూలై 15 వరకు సిఫార్సు లేఖలను స్వీకరించకూడదని టీటీడీ నిర్ణయించింది. అదనంగా ఖమ్మంలో 20 ఎకరాల్లో టీటీడీ ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపింది.

# మిర్యాలగూడ అభివృద్ధి -- మూడు దశాబ్దాల రాజకీయాల మధ్య నిలిచిపోయిన ట్రాఫిక్ సమస్య

మిర్యాలగూడ పట్టణం నేడు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్య ఒక్కరోజులో పుట్టినది కాదు. ఇది గత మూడు దశాబ్దాలుగా తీసుకోని నిర్ణయాల ఫలితం. సుమారు 30 సంవత్సరాల క్రితమే పరిష్కారం కావాల్సిన ఈ సమస్య, రాజకీయాల మధ్య ఇరుక్కుపోయి ఇప్పటికీ కొనసాగుతుండటం ఒక చేదు వాస్తవం.

ఆ కాలంలోనే పట్టణ విస్తరణ, వాహనాల పెరుగుదల, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని బైపాస్ రహదారులు, ట్రాఫిక్ డైవర్షన్ ప్రణాళికలు అమలు చేసి ఉండి ఉంటే, ఈరోజు మిర్యాలగూడ ప్రజలు ఇంత ఇబ్బంది పడేవారు కాదు. కానీ అప్పటి నుంచి ఇప్పటివరకు వివిధ ప్రభుత్వాలు, వివిధ పార్టీలు అధికారంలోకి వచ్చినప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించలేదు.

ప్రత్యేకంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే, గతంలో ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు అధికార పార్టీలతో పొత్తులు పెట్టుకుని, "మేము అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యం" అని ప్రజలను నమ్మించాయి. ప్రజలు విశ్వసించి గెలిపించారు. కానీ అధికారంలోకి వెళ్లిన తర్వాత కూడా, దాదాపు పదేళ్ల కాలంలో ఈ కీలక సమస్యకు పరిష్కారం తీసుకురాలేకపోయాయి. ఇది ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీసిన అంశం.

ఇప్పుడు మరోవైపు, ప్రస్తుత ప్రభుత్వం కూడా గత ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితులు, అప్పుల భారం వంటి కారణాలతో పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేకపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇది ఒక వాస్తవం కావచ్చు.



కానీ ప్రజల దృష్టిలో మాత్రం ప్రశ్న ఒకటే --- సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుంది?

ఇక్కడ ఒక ముఖ్యమైన అంశం బయటపడుతోంది.

అధికారంలో ఉన్నప్పుడు చేయని వారు, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక సమస్యల గురించి మాట్లాడటం ప్రజల్లో సందేహాలు కలిగిస్తోంది. ప్రజలు ఇప్పుడు మరింత చైతన్యవంతంగా మారారు. ఎవరు ఏ సమయంలో ఏం చేశారు, ఏం చేయలేదు అన్నది గమనిస్తున్నారు.

మిర్యాలగూడ ఒక సాధారణ పట్టణం కాదు. ఇది వ్యవసాయం, వ్యాపారం, రవాణా---ఖశ్రీశ్రీ కలిసిన ఒక కీలక కేంద్రం. ఇలాంటి ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య కొనసాగడం అంటే అది కేవలం రోడ్ల సమస్య కాదు; అది మొత్తం అభివృద్ధిని ప్రభావితం చేసే అంశం.

అందుకే ఇప్పుడు అవసరం రాజకీయ విమర్శలు కాదు. ప్రజలకు కావాల్సింది స్పష్టమైన పరిష్కారం. సమగ్ర ట్రాఫిక్ మాస్టర్ ప్లాన్, పూర్తి స్థాయి బైపాస్ రోడ్లు, పట్టణ విస్తరణకు సరిపోయే ప్రణాళికలు, సమన్వయంతో అమలు --- ఇవన్నీ అత్యవసరం.

ముఖ్యంగా, అభివృద్ధి అనే పేరుతో తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉండాలి. తాత్కాలిక ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయాలు, తర్వాత కాలంలో ప్రజలకు భారంగా మారతాయి అనే విషయం మిర్యాలగూడ పరిస్థితి మళ్లీ గుర్తు చేస్తోంది.

చివరగా ఒక స్పష్టమైన సందేశం ---

మిర్యాలగూడ ప్రజలు మౌనంగా లేరు. వారు గమనిస్తున్నారు. అర్థం చేసుకుంటున్నారు.

ఇక వారికి కావాల్సింది మాటలు కాదు --- ఫలితాలు.

అభివృద్ధి అంటే నినాదం కాదు...

అది ప్రజల జీవితాల్లో కనిపించాలి.

గుడిపాటి సైదులు బాబు



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న గారి ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు బొల్లం జ్యోతి గారి ఆధ్వర్యంలో ఈరోజు ఉప్పల్లో నూతన కమిటీ వేయడం జరిగింది ఉప్పల్ మండల అధ్యక్షురాలుగా అరుణ గారిని నియమించడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణన్న గారు హాజరయ్యారు





ఖమ్మం జిల్లా టీ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో చింతకాని మండల ఎం పి డి ఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ మాదిగ మాట్లాడుతూ గతంలో దళిత బంధు వచ్చిన చింతకాని మండలంలోని 26 గ్రామాల వారికి పది లక్షల స్కీములో నుండి సగం ఇచ్చి సగం రాణి వారికి వెంటనే మంజూరు చేయాలి గ్రామాలలో సమాధుల జాగా లేని గ్రామాలలో సమాధుల జాగా వెంటనే చూపించాలి దళిత బంధు స్కీం బదులు అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయలు ఇస్తానన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లింల సబ్ ప్లాన్ నిధులు వెంటనే మంజూరు చేయాలి ఉర్దులు వితంతువులు వికలాంగులకు రావాల్సిన పింఛన్ వెంటనే మంజూరు చేయాలి గవర్నమెంట్ నుండి ఏ స్కీములు అయినా సరే నిజంగా నిరుపేదలకి రెవెన్యూ ద్వారా సర్వే చేసి ముందు భాగ వెనక బడ్డ వారికి మంజూరు చేయాలని మాట్లాడటం జరిగినది ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు మాదిగ మాట్లాడుతూ దళిత బంధు స్కీము రానివాళ్లం చాలా ఇబ్బంది పడుతున్నాం తొందరగా మంజూరు చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తగరం ఆదాం మాదిగ జిల్లా సీనియర్ నాయకులు పొట్ట పింజర వెంకటరత్నం మాదిగ ఎం బాబు ఎన్ ఉపేందర్ సిహెచ్ జయరాజ్ జి రామకృష్ణ టి పద్మ వి వెంకటరమణ ఏపూరి వెంకన్న ఎల్ దేవనాదం అమర్లపూడి జయమ్మ తదితరులు పాల్గొని వినతి పత్రం ఇవ్వడం జరిగినది





తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం హైదరాబాద్ ఖైరతాబాద్ తెలంగాణ భవన్లో నిర్వహించారు సభా అధ్యక్షులు కులకచర్ల శ్రీనివాస్ గారి అధ్యక్షతలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాతియ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గారు రాష్ట్ర మేధావుల సంఘం అధ్యక్షులు విద్యార్థి సంఘం నాయకులు కార్యవర్గం

మరియు బిసి మహిళలు

బీసీ యువజన నాయకులు

అనేకమంది పాల్గొన్నారు రాష్ట్ర మహిళా బీసీ సంఘము వర్కింగ్ ప్రెసిడెంట్ మనోరమ్మ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మహబూబాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి చెన్నూరి విజయలక్ష్మి గారు జిల్లా ఉపాధ్యక్షులు పొన్నవైన మాధవి గారు జిల్లా కార్యదర్శి మండ రేణుక సురేష్ గారు మరియు టౌన్ మహిళ ఉపాధ్యక్షులు

భోజన పల్లి గోవిందమ్మ గారు బీసీల ఐక్యత వర్ధిల్లాలి బీసీలకు రాజ్యాధికారం దక్కాలి మేమెంతో మాకంత అనే నినాదంతో ఇంత వరకు మనము అగ్రకులాల వాళ్ళ కోసం పని చేసినాము ఇక నుండి

మనవాళ్ళు ముఖ్యమంత్రి కావాలి

అప్పుడే మనకు రాజ్యధికారం

వచ్చినట్లు బీసీ కులాలన్నీ ఐక్యత

కలిగి ఎలాంటి బేదాభిప్రాయం లే

కుండా కలిసి కట్టుగా

ముందుకు వెళుదాం

జై బిసి జై జై బీసీ



















.కేరళంలో యూడీఎఫ్ స్ఫూర్తిదాయక విజయం.
.కూటమి నేతలు, కార్యకర్తలకు హార్దిక శుభాకాంక్షలు.
.అభివృద్ధి కోసం ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు.
.ఈ విజయం దక్షిణాదిలో కాంగ్రెస్‌కు కొత్త శక్తిని ఇచ్చింది.
.కేరళంలో యూడీఎఫ్ ఘన విజయం పై సీఎం రేవంత్ రెడ్డి గారు అభినందనలు..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# పలు శుభకార్యాలలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు..


చింతపల్లి మండలం, మాల్ పట్టణంలోని జయ గార్డెన్స్ జరిగిన తక్కలపల్లి గ్రామానికి చెందిన మేతరి యేసు – శోభారాణి గారి పిల్లల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని



చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.

చింతపల్లి మండలం, మదనాపురం గేటు వద్ద సిద్దాల దశరథ గార్డెన్స్లో జరిగిన కట్ట జైపాల్ – పుష్పలత గారి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు..

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



రేపు (07.05.2026) దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి కార్యక్రమాలు:

ఉదయం 10:00గంటలకు హైదరాబాద్ లో రెవెన్యూ మరియు గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో జరిగే ఉమ్మడి నల్గొండ జిల్లా రివ్యూ మీటింగ్ లో పాల్గొంటారు.

మధ్యాహ్నం 1:30 గంటలకు చందంపేట మండలంలోని రేకులగడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 2:00 గంటలకు చందంపేట మండలం కంబాలపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఇట్లు
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం – దేవరకొండ.






# తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా పదవి బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ గారి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఓయూ బహుజన విద్యార్థి సంఘాల నాయకులు

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన సి వి ఆనంద్ గారిని బహుజన విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మనబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల సంజయ్ ఆధ్వర్యంలో బహుజన విద్యార్థి సంఘాల నాయకులు డీజీపీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సంఘాల జాక్ చైర్మన్ సంజయ్ మాట్లాడుతూ



ఓయూ పూర్వ విద్యార్థి సివి ఆనంద్ గారు రాష్ట్ర డిజిపిగా ఉన్నత స్థానంలోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. సీ. వీ ఆనంద్ గారి సేవలు, పోలీస్ శాఖలో చాలా మెరుగైన ఫలితాలను అందించిన ఘనత ఆయనకు ఉందని, తెలంగాణ రాష్ట్రంలో డీజీపీగా శాంతిభద్రల పర్యవేక్షణలో మరింత పేరు తీసుకురావాలని తెలంగాణ రాష్ట్రా ప్రజలకు పోలీస్ వ్యవస్థని మరింత దగ్గర చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లిబహుజన విద్యార్థి సంఘాల నాయకులు యుగంధర్ వెంకన్న గౌడ్ రమేష్ వెంకట్ కిషోర్ ఈరెంటి విజయ్ నరేష్ బాబు సత్యం ఆకాష్ తదితరులు పాల్గొన్నారు


















నకిరేకల్ నియోజకవర్గం :-

మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

1. నకిరేకల్ పట్టణం: కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు అంబటి నరేష్ గారి తల్లి వీరమ్మ గారు ఇటీవల మరణించగా, వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం చెప్పారు.

2. నార్కట్‌పల్లి మండలం, దాసరిగూడెం: గ్రామానికి చెందిన ఉప్పల రాధిక గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన సంతాపాన్ని తెలియజేశారు.







నకిరేకల్ నియోజకవర్గం :-

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు బుధవారం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

1. నకిరేకల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన చిర్రబోయిన నాగరాజు గారి కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

2. నకిరేకల్ పట్టణానికి చెందిన ఆడెపు రమేష్ గారి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్నారు.

3. రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన బొంత మల్లేష్ గారి వివాహానికి హాజరయ్యారు.

4. కేతపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన గొలుసుల నర్సయ్య గారి కుమారుడి వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. 5. నార్కట్‌పల్లి మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన ఉప్పల లింగారెడ్డి గారి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# నకిరేకల్ మున్సిపల్ పాలకవర్గ ముగింపు సభలో ఎమ్మెల్యే వేముల వీరేశంగారు








అన్వేషనేత్రం ప్రతినిధి

నకిరేకల్ మున్సిపాలిటీ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పాలకవర్గ ముగింపు సభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే గారు శాలువాతో ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే వీరేశం గారు మాట్లాడుతూ "మున్సిపాలిటీ అభివృద్ధికి మన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఇప్పటికే ?15 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాం" అని తెలిపారు. "ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ సహకరించాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు, పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నార



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాల సదనం నూతన భవనాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనరసింహ గారు ప్రారంభించారు.




# నకిరేకల్‌లో రైతు వార్షికోత్సవం: రైతులే దేశానికి వెన్నుముఖ- ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

నకిరేకల్ పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన "రైతు వార్షికోత్సవం" కార్యక్రమంలో ప్రభుత్వ







విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం గారు మాట్లాడుతూ "రైతులు దేశానికి వెన్నుముఖ. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. రైతుల సంక్షేమం కోసం మన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. రైతు భరోసా, ఉచిత విద్యుత్, పంట బీమా, కనీస మద్దతు ధరతో కొనుగోళ్లు వంటివి కొనసాగిస్తున్నాం" అని తెలిపారు. "రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటాం. దళారుల బెడద లేకుండా ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తోంది" అని హామీ ఇచ్చారు. అనంతరం రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. సాగునీరు, విత్తనాలు, ఎరువుల సమస్యలపై రైతులు లేవనెత్తిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిరేకల్ మున్సిపాలిటీలో నిన్న నేడు ?17 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు: ఎమ్మెల్యే వేముల వీరేశంగారు






నకిరేకల్ మున్సిపాలిటీలో నిన్న, నేడు కలిపి సుమారు ?17 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం గారు మాట్లాడుతూ "గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారు. వాటితోనే నకిరేకల్ పట్టణంలో సీసీ రోడ్లుడ డ్రైనేజీలు, మౌలిక వసతులు, మరియు కాలంవారి కుంట ఆధునీకరణ వేగంగా పూర్తి "చేస్తామని" అని తెలిపారు. "నకిరేకల్ మున్సిపాలిటీలో చాలా మంది పేద వారు ఉన్నారు. వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాం. మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధి వైపు అండగా ఉండాలి" అని ఎమ్మెల్యే గారు అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
# అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట






# లక్నోలో అన్యాయం జరిగింది.. ముంబైలో అవకాశం వచ్చింది..

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఐపీఎల్ 2026 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు తుది జట్టులో చోటు దక్కక బెంచ్‌కే పరిమితమైన అర్జున్, ఇప్పుడు తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి మరో లీగ్‌లోకి అడుగుపెడుతున్నారు. ముంబై టీ20 లీగ్ ఆడేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అర్జున్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఐపీఎల్ 2026 సీజన్ ట్రేడింగ్ విండోలో భాగంగా ముంబై ఇండియన్స్ నుంచి లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి అర్జున్ టెండూల్కర్ మారారు. అయితే లక్నో మేనేజ్‌మెంట్ ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో అర్జున్‌ను తుది జట్టులోకి తీసుకోలేదు. నెట్ ప్రాక్టీస్‌కే పరిమితమవుతున్న అర్జున్, తన టాలెంట్ నిరూపించుకునేందుకు సరైన వేదిక కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ తరుణంలో టీ20 ముంబై లీగ్ నాల్గవ సీజన్ అర్జున్ కెరీర్‌కు కీలకం కానుంది. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఏ ఆటగాడైనా 12 నెలల కాలంలో కేవలం ఒకే ఒక గుర్తింపు పొందిన రాష్ట్ర లీగ్‌లో పాల్గొనాలి (ఐపీఎల్ మినహా). అర్జున్ టెండూల్కర్ గతేడాది కాలంలో ఇతర రాష్ట్రాల టీ20 లీగ్‌లలో ఆడలేదు కాబట్టి, ముంబై లీగ్‌లో ఆడేందుకు అతనికి అర్హత లభించింది. వాస్తవానికి అర్జున్ ప్రస్తుతం గోవా తరపున దేశవాళీ క్రికెట్ ఆడుతున్నప్పటికీ, గతంలో ముంబై జట్టుకే ప్రాతినిధ్యం వహించినందున ఈ లీగ్‌లో పాల్గొనేందుకు అనుమతి ఇచ్చారు. ముంబై టీ20 లీగ్‌కు సంబంధించిన వేలం ప్రక్రియ మే 2వ తేదీన జరగనుంది. పురుషుల, మహిళల విభాగాలకు వేర్వేరుగా నిర్వహించే ఈ వేలంలో అర్జున్ టెండూల్కర్ పేరును చేర్చాలని బీసీసీఐ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జూన్ నెల మొదటి 15 రోజుల్లో ఈ టోర్నమెంట్ జరగనుంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఈ లీగ్ ప్రారంభం కానుండటం అర్జున్ వంటి యంగ్ ప్లేయర్లకు మంచి ప్రాక్టీస్, అవకాశంగా మారుతుంది. అర్జున్ టెండూల్కర్ ఇటీవల రంజీ ట్రోఫీలో గోవా తరపున ఆడుతూ నిలకడగా రాణిస్తున్నారు. లెఫ్ట్ ఆర్మ్ పేసర్ గానే కాకుండా, అవసరమైనప్పుడు బ్యాట్ తో కూడా మెరుపులు మెరిపించగల కెపాసిటీ అతనికి ఉంది. ఐపీఎల్ లో లక్నో టీమ్ అవకాశం ఇవ్వకపోవడంతో, ముంబై లీగ్ ద్వారా తన సత్తా ఏంటో నిరూపించి, వచ్చే సీజన్ కల్లా టీమ్ మేనేజ్‌మెంట్ దృష్టిని ఆకర్షించాలని అర్జున్ భావిస్తున్నారు. సచిన్ వారసుడిగా తన మీద ఉన్న ఒత్తిడిని అధిగమించి ఈ లీగ్‌లో ఎలా రాణిస్తారో చూడాలి.



# వైభవ్ విధ్వంసం చూసి జడుసుకున్న కేఎల్ రాహుల్

ఐపీఎల్ 2026 సీజన్ అనేక సంచలనాలకు వేదికవుతోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరుస్తున్నాడు. ఈ బుడతడి ఆటతీరు చూసి టీమిండియా స్టార్ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ కేఎల్ రాహుల్ సైతం షాక్ అయ్యారు. తాను కలలో కూడా ఊహించని అద్భుతమిది అంటూ సూర్యవంశీ టాలెంట్‌పై రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగబోయే 43వ మ్యాచ్‌కు ముందు కేఎల్ రాహుల్ స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక



## సినిమా CINEMA



# విశ్వంభరలో త్రిష లుక్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ ఎపిక్ 'విశ్వంభర' సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా నటి త్రిష కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఆమె క్యారెక్టర్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ పోస్టర్‌లో త్రిష ట్రెడిషనల్ లుక్‌లో డివైన్ ఔరాతో కనిపిస్తూ ఆకట్టుకుంది. అయితే ఇది కేవలం గ్లామర్ పాత్ర మాత్రమే కాదని, కథలో కీలక పాత్ర పోషించబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, త్రిష పోషిస్తున్న 'అవని' పాత్ర సినిమా కథలో కీలక మలుపులు తీసుకువచ్చే ప్రధాన అంశంగా ఉండనుంది.



# కల్కి-2 షూటింగ్‌లో ప్రభాస్ చేరిక

ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898 -2' ఫ్రాంచైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్-నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ షూట్‌కు సంబంధించి మేకర్స్ ఏమైనా అప్‌డేట్స్ అందిస్తారేమో చూడాలి. కాగా ఫస్ట్ పార్ట్‌లో దీపికా పదుకొనే పోషించిన సుమతి పాత్ర కోసం సీక్వెల్‌లో ఇంకా ఏ నటిన్ని ÷నైల్ చేయలేదు మేకర్స్. కమల్ హాసన్‌తోపాటు పలువురు కీలక నటీనటులు సీక్వెల్‌లో కనిపించబోతున్నట్టు తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి అప్‌డేట్ రావాల్సి ఉంది. భారీ విజువల్ వండర్‌గా మారిన 'కల్కి'లో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లీడ్‌యాక్టర్లు నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.




# సుకుమార్‌తో రామ్‌చరణ్ తదుపరి చిత్రం జూలైలో పట్టాలకెక్కే అవకాశం

కథానాయకుడు రామ్‌చరణ్ 'పెద్ది' సినిమాని ఇప్పటికే పూర్తి చేశారు. ఇది జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఇప్పుడు అందరి చూపు ఆయన తదుపరి చిత్రంపై పడింది. 'ఆర్‌సీ17' వర్కింగ్ టైటిల్‌తో సెట్స్‌పైకి వెళ్లనున్న ఆ సినిమాకి సుకుమార్ దర్శకత్వం వహించనున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ చిత్ర స్క్రిప్ట్ పనులు ఓ కొలిక్కి వచ్చాయని.. సుకుమార్ దీనికి తుది మెరుగులు దిద్దడంలో తలమునకలై ఉన్నారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా చిత్రీకరణకు సంబంధించి ఓ ఆసక్తికర కబురు బయటకొచ్చింది. ఈ కొత్త చిత్రాన్ని జులైలో పట్టాలెక్కిం చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మైత్రీకి చెందిన నిర్మాతల్లో ఒకరైన చెర్రీ వెల్లడించారు. 'రంగస్థలం' విజయం తర్వాత చరణ్ – సుక్కు కలయికలో రానున్న రెండో చిత్రం కావడంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. దీనికి తగ్గట్లుగానే ఈసారి సుకుమార్ తనదైన శైలిలో మరో శక్తిమంతమైన మాస్ యాక్షన్ కథను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434